<u>పత్రికాప్రకటన</u> <u>కాకినాడ, ఆగస్టు 10, 2020.</u>

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని రాష్ట్ర స్థాయి కోవిడ్ ఆసుపత్రిగా మార్చినందున రోగులు ఇబ్బందులకు గురికాకుండా ఉచిత బస్సుల ద్వారా వివిధ రిఫరల్ ఆసుపత్రులకు తరలించడం జరుగుతుందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు.

సోమవారం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి ఓ.పి. నిమిత్తం వచ్చే వివిధ రోగులను రిఫరల్ ఆసుపత్రులకు తరలించే ఉచిత బస్సులను మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, కాకినాడ ఎం.పి. వంగా గీత, జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డిలు జండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాకినాడ జిజిహెచ్ ను రాష్ట్ర స్థాయి కోవిడ్ ఆసుపత్రిగా మార్చినందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా వైద్య సేవల నిమిత్తం జిజిహెచ్ కు వచ్చే రోగులు ఓ.పి. తీసుకుని రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో ఉచితంగా ఆయా రిఫరల్ ఆసుపత్రులకు తరలించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు కరోనా వైరస్ పట్ల భయాందోణలకు గురవుతున్న వేళ జిజిహెచ్ లో ఆక్సీజన్ సదుపాయంతో సుమారు 1000 పడకలను సిద్ధం చేయడం లో భాగంగా ఈ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా పిల్లలు, ప్రసూతీ, కేన్సర్ వార్డులకు సంబంధించిన సేవలు ఇక్కడే అందుబాటులో ఉంటాయని, దీని పై ప్రజలు అవగాహన కల్పించుకోవాలని మంత్రి తెలిపారు. జిజిహెచ్ కు వచ్చే రోగులు ఆందోళనకు గురి కాకుండా ఆరోగ్య శ్రీ సేవలందించే అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల వివరాలు తెలిపే వివిధ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కష్ట కాలంలో ప్రైవేట్ ఆసుపత్రులలో కేవలం ధనార్జనే లక్ష్యం కాకుండా వైద్యం నారాయణో హరి నానుడికి అనుగుణంగా సామాజిక స్పృహతో సేవలు అందించి, ప్రభుత్వంతో సహకరించాలని మంత్రి తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 2 లక్షల 83 వేలు కోవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, 31,480 పాజిటివ్ కేసులుకాగా, అందులో సుమారుగా 14 వేలు యాక్టివ్ కేసులు ఉన్నాయన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 17 వేల మంది కోవిడ్ నుండి కోలుకున్నారని మంత్రి తెలిపారు. అదే విధంగా హోమ్ ఐసొలేషన్ లో 10,850 చికిత్స పొందుతున్నారన్నారు. ప్రజలు ఆందోళనకు గురికాకుండా అనుమానిత లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి కోవిడ్ నియంత్రణకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటూ , అన్ని ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఎంతటి ప్రమాదకర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జిల్లాకు

సంబంధించి కోవిడ్ నియంత్రణకు ఇద్దరు జాయింట్ కలెక్టర్లు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కరోన వైరస్ ప్రారంభం నాటి నుండి పారిశుధ్య కార్మికుల స్థాయి నుండి కలెక్టర్ వరకు ప్రాణాలు ఫణంగా పెట్టి పని చేస్తున్నారని మంత్రి తెలిపారు. అనంతరం వైద్య సేవలు అందించే రిఫరల్ ఆసుపత్రుల వివరాల పాంప్లెట్ ను మంత్రి, ఎం.పి., కలెక్టర్ మరియు జాయింట్ కలక్టర్లు ఈ సందర్భంగా విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ లు కీర్తీ చేకూరి, జి.రాజకుమారి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. యం.రాఘువేంద్రరావు, ఆర్.ఎం.ఓ. డా.గిరిధర్, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ వై.డి.రామారావు, అర్బన్ తహశిల్దార్ వై.హెచ్.ఎస్.సతీష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )